# Vaartha

## Job guarantee courses from JNTU

**Date: 24-09-2010 | Edition: Hyderabad | Page: 7 | Source: Bureau | Clip size (cm): W: 13 H: 9**

**Clip: 1 of 1**

# జెఎన్‌టియులో జాబ్‌గ్యారెంటీ కోర్సులు



సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఛాన్సలర్ డిఎన్‌రెడ్డి

**కెపిహెచ్‌బి సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంలో జాబ్‌గ్యారెంటీ కోర్సులను ప్రవేశపెడుతుందని జెఎన్‌టియు వైస్ చాన్సలర్ డిఎన్‌రెడ్డి అన్నారు. జెఎన్‌టియు, డబ్లూఇఆర్‌ఐ అకాడమీ ఆధ్వర్యంలో నూతన కోర్సులకు ప్రవేశాపెట్టేందుకు గత కొద్ది రోజుల క్రితం ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా జెఎన్‌టియు తాజాగా ప్రవేశపెట్టిన విఎల్‌ఎస్‌ఐ ఎంబెడెడ్ సిస్టం కోర్సులో 58మంది విద్యార్థులకు చేరారు. గురువారం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విఎల్‌ఎస్‌ఐ ఎంబెడెడ్ సిస్టిమ్స్ నూతన కోర్సులో చేరిన విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో నైతిక ధైర్యాన్ని కల్పించేందుకు కొత్త కోర్సులను ప్రవేశాపెట్టడమే కాకుండా వారికి జాబ్ గ్యారెంటెడ్ కల్పిస్తున్నామని ఆయన వివరించారు. రానున్న రోజుల్లో విద్యార్థుల అభిరుచులను, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన కోర్సుల రూపకల్పనకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులతో పాటు ప్రొఫెసర్ శ్రీకాంత్, మాదవీలత పాల్గొన్నారు.